ఆంధ్రజ్యోతి

ఉష్ణోగ్రతలు గరిష్ఠం : 33.0 । కనిష్ఠం : 21.0

ANDHRAJYOTHY

5



నారాయణపేట

జిల్లా వార్తలు

సోమవారం 10 ఫిబ్రవరి 2025

పకడ్బందీగా ప్లాస్టిక్ నియంత్రణ

● తెలంగాణ చీఫ్ సెక్రటరీ శాంతికుమారి

6



శ్రీశైల క్షేత్రంలో తెలంగాణ చీఫ్ సెక్రటరీ శాంతికుమారి

పాత ఎంపీడీవో కార్యాలయంలో మంటలు

● దగ్ధమైన పైళ్లు ..

వాటిని తొలగిస్తుండగా బయటపడిన పురుషుడి మృతదేహం

● నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లిలో ఘటన

● రూ.ఐదు లక్షల నష్టం

7

కన్నీరు పెట్టిస్తున్న మిర్చి ధర

● పెరిగిన పెట్టుబడి.. తగ్గిన రాబడి

● మద్దతు ధర కల్పించాలని కోరుతున్న రైతులు

● రెండేళ్లుగా అప్పుల ఊబిలోకి రైతులు

7

విద్యార్థులకు ఇక సంపూర్ణ

ప్రోగ్రెస్ కార్డులు

● జాతీయ విద్యావిధానంలో భాగంగా అమలు

● అందులో విద్యార్థుల పూర్తి వివరాలు

● ఉమ్మడి జిల్లాలో 3,237 ప్రభుత్వ పాఠశాలలు

● వాటిలో విద్యనభ్యసిస్తున్న 3.58 లక్షల మంది స్టూడెంట్స్

● ఇప్పటికే ప్రతీ జిల్లా నుంచి ఏఎంవో, ఇద్దరు టీచర్లకు శిక్షణ





సీసీకుంట మండలంలోని ఓ పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో ప్రవీణ్‌కుమార్, ఏఎంవో దుంకుడు శ్రీనివాస్(ఫైల్)

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువులో సాధించిన మార్కుల వివరాలను తెలుసుకునేందుకు ఇప్పటి వరకు ప్రోగ్రెస్ కార్డులు అందిస్తున్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన విద్యావిధానం ప్రకారం కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఎన్‌సీఈఆర్‌టీ 2024-2025 విద్యా సంవత్సరం నుంచి విద్యార్థుల మార్కులతో పాటు, సంపూర్ణ స్థితిగతులు తెలుసుకునేందుకు సంపూర్ణ(హోలిస్టిక్) ప్రోగ్రెస్ కార్డులు అందించనున్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే జిల్లాల్లోని ఏఎంవోలు, ప్రతీ జిల్లా నుంచి స్కూల్ అసిస్టెంట్, సెకండరీ గ్రేడ్ టీచర్లకు హైదరాబాద్‌లో రెండు రోజుల పాటు శిక్షణ ఇచ్చారు. ఈ విద్యా సంవత్సరం నుంచే హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు అందించేలా చర్యలు తీసుకుంటున్నారు.

విద్యార్థుల పూర్తి వివరాలు..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 3,227 పాఠశాలల్లో మూడు లక్షల 58 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరికి ఎస్‌ఏ-1, ఎస్‌ఏ-2 పరీక్షల అనంతరం ప్రగతి నివేదిక కార్డులు అందిస్తున్నారు. అందులో మార్కుల వివరాల తోపాటు విద్యార్థుల హాజరు శాతం ఉంటుంది. జాతీయ విద్యా విధానం అమలులో

(మిగతా 6లో..)

విద్యార్థులు తమ బలాలను వారే తెలుసుకొనే అవకాశం

హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డుతో విద్యార్థులు తమ బలా బలాలు వారే తెలుసుకునే అవకాశం ఉంటుంది. నూతన విద్యావిధానం అమలులో భాగంగా కేంద్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తెచ్చేందుకు దానిని రూపొందించింది. ఇది ఒక అద్భుతమైన సాధనం విద్యార్థి స్కూల్ మారినా, ఉపాధ్యాయుడు మారినా అన్ని విషయాలు అందులో ఉంటాయి. ఈ కార్డు రూపొందించేందుకు ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో శిక్షణ ఇచ్చారు.

- దుంకుడు శ్రీనివాస్, ఏఎంవో, మహబూబ్‌నగర్ జిల్లా

ఇంకిన నీరు

● ఇబ్బందుల్లో రైతులు

» జూరాల ప్రాజెక్టులో రోజురోజుకు తగ్గుతున్న నీరు

» వారబందీ పద్ధతిలో 35 వేల ఎకరాలకు సాగు నీరు

» పంట చేతికి వచ్చే వరకు నీరు అందడం ప్రశ్నార్థకమేనా?

» కర్ణాటక ప్రభుత్వంపైనే ఆశలు

పంటల సాగుకు ప్రధాన వనరుగా ఉన్న జూరాలలో నీరు ఇంకడంతో రైతు ఇబ్బందుల్లో పడ్డాడు. దీని కింద ఉన్న ఆయకట్టుకు నీటి విడుదలపై సందిగ్ధం నెలకొన్నది. ప్రస్తుతం వారబందీ కింద ఎడమ, కుడి కాలువల ద్వారా నీటిని విడుదల చేస్తున్నారు. అయితే, వచ్చే వేసవిలో తాగునీటి సమస్య కూడా జఠిలంగా మారే అవకాశం లేకపోలేదు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఇటీవల ఉమ్మడి జిల్లా నుంచి మంత్రితో పాటు ఎమ్మెల్యేలు కర్ణాటక ప్రభుత్వంతో చర్చలు జరిపారు. ఆరు టీఎంసీల నీటిని దిగువకు వదలాలని కోరగా, అందుకు కర్ణాటక ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఇదే జరిగితే యాసంగి సాగుకు ఢోకా ఉండదని రైతులు అంటున్నారు. అప్పటిదాకా నీటి విడుదలను సక్రమంగా జరపాలని రైతులు కోరుతున్నారు.

నీటి నిల్వలు తగ్గుతున్న మాట వాస్తవమే..


ఈ విషయంపై జూరాల ప్రాజెక్టు అధికారి జుబేర్ అహ్మద్‌ను 'ఆంధ్రజ్యోతి' సంప్రదించగా, జూరాల ప్రాజెక్టు నీటి నిల్వలు తగ్గుతున్న విషయం వాస్తవమేనన్నారు. మంత్రితో పాటు ఎమ్మెల్యేలు కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడినట్లు చెప్పారు. ఎగువ నుంచి నీటి విడుదల అయితే సమస్య ఉండదన్నారు. ప్రాజెక్టులోని నీటిని వృథాగా పోకుండా చూసుకోవాలన్నారు. సమస్యను అధిగమిస్తామని వివరించారు.

అమరచింత, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): యాసంగి సాగు రైతులకు చివరి వరకు సాగునీరు అందుతుందా? లేదా? అనే సందిగ్ధంతో ఉన్నారు. దినదినం జూరాల ప్రాజెక్టు జలాశయంలో నీటి నిల్వలు తగ్గుతూ వస్తుండటంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు. ముందస్తు అంచనాలతో అధికారులు వారబందీ పద్ధతి ద్వారా సాగు నీటిని విడుదల చేస్తున్నప్పటికీ వచ్చే వేసవిలో ఉమ్మడి జిల్లాలకు తాగునీటిని సైతం అందించే అంచనా ఉండటంతో యాసంగి రైతుల్లో ఆందోళన కాస్తా పెరుగుతోందని చెప్పవచ్చు.

20 వేల ఎకరాలకు నీరు

జలాశయంలో నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని ఇన్‌టెక్ వెల్ ప్రధాన ఎడమ కాలువ 0.1 నుంచి రామన్‌పాడు రిజర్వాయర్

- మిగతా 6లో..



జూరాల బ్యాక్ వాటర్

బీజేపీ గెలుపు చారిత్రాత్మకం

● పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ



మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణ

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీ శాసన సభ ఎన్నికల్లో బీజేపీ చారిత్రాత్మక విజయం సాధించిందని ఆ పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు, పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ అన్నారు. ఆ ఎన్నికల ఫలితాలను ఉద్దేశించి ఆదివారం ఆమె జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత పదేళ్లలో ఆప్ పాలన ఢిల్లీలో అధ్వాన్నంగా మారిందన్నారు. ఢిల్లీ అభివృద్ధే అజెండాగా అక్కడి ప్రజలు స్వయంగా ప్రచారం చేసి, బీజేపీకి గొప్ప విజయాన్ని అందించారన్నారు. వారికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు రాకపోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. ఆ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, ఆ పార్టీ కేల్ ఖతం దుకాణ్ బంద్ అని వ్యాఖ్యానించారు. సున్నాతో హ్యాట్రిక్ కొట్టిందని ఎద్దేవా చేశారు. వాడిన కమలం వికసించిందని, ఓడిన చీపురు మూలకెళ్లిందని, ఏ చీపురు గుర్తుతో ఆప్ అధికారంలోకి వచ్చిందో.. ఆ చీపురు గుర్తుతోనే ప్రజలు ఊడ్చేశారని అన్నారు. మహారాష్ట్ర, ఢిల్లీ ఎన్నికల్లో ప్రచారం చేసిన రేవంత్‌రెడ్డికి ఆయా రాష్ట్రాల్లో గాడిద గుడ్డు మిగిలిందని ఎద్దేవా చేశారు. దేశంలో కాంగ్రెస్ పని అయిపోయిందన్నారు. ఇక్కడున్న కాంగ్రెస్ ప్రభుత్వం హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీఎం ఆవాస్ యోజన నిధులతో చేపట్టిన వాటికి ఇందిరమ్మ ఇళ్ల అని పేరుపెడితే ఊరుకోబోమని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని, అప్పుడే గ్రామాల అభివృద్ధికి నిధులు వస్తాయన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజా రెడ్డి పాల్గొన్నారు.

నేడు ఓటరు జాబితా ప్రకటన

● జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యుల ఎన్నికలకు రేపు పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా విడుదల

● 13న రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాలు

● నారాయణపేట జిల్లాలో 13 జడ్పీటీసీలు, 136 ఎంపీటీసీ స్థానాలు

● కొత్తపల్లి, గుండుమాల్ కొత్త మండలాలతో పెరిగిన జడ్పీటీసీలు



గుండుమాల్ ఎంపీడీవో కార్యాలయం

నారాయణపేట, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట జిల్లాలో ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యుల ఎన్నికల పోరుకు అధికారులు సమాయత్తం అవుతున్నారు. అందులో భాగంగా అధికారులు సోమవారం ఓటరు జాబితాను ప్రకటించనున్నారు. గ్రామ పంచాయతీల్లో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక కోసం ఇప్పటికే పంచాయతీల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేశారు. దీనిని ప్రామాణికంగా తీసుకొని, అదనంగా వచ్చిన ఓటర్ల సంఖ్యను కలుపుకొని జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యుల ఎన్నికల కోసం తుది ఓటరు జాబితాను సిద్ధం చేస్తారు. 11న పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా తయారు చేస్తారు. 11 నుంచి 13 వరకు ఫిర్యాదులు, అభ్యంతరాలు స్వీకరిస్తారు. 13న రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాలు నిర్వహించి, 14న అభ్యంతరాలు, సూచనలు పరిశీలిస్తారు. అదేరోజు కలెక్టర్ నుంచి అనుమతి పొందుతారు. 15న పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రకటిస్తారు. ఈ సారి జిల్లాలో కొత్తగా కొత్తపల్లి, గుండుమాల్ మండలాలు ఏర్పాటయ్యాయి. వాటికి తొలిసారి జడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించనుండటంతో ఆయా స్థానాలకు పోటీ పడేందుకు ప్రధాన రాజకీయ పార్టీల ఆశావహులు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రజలను, పార్టీ క్యాడర్‌ను మంచి చేసుకొని, ప్రాదేశిక పోరుకు సిద్ధమౌతున్నారు.

13 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు

పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం కొత్త మండలాల్లోని గ్రామాలకు అనుగుణంగా ఎంపీటీసీ స్థానాలను ప్రకటించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మూడున్నర జనాభాకు ఒక ఎంపీటీసీ స్థానాన్ని కేటాయించనున్నారు. జిల్లా వ్యాప్తంగా ఇదివరకు 11 మండలాలు ఉండగా, కొత్తపల్లి, గుండుమాల్ మండలాలు కొత్తగా ఏర్పాటు కావడంతో 13 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. కాగా, జిల్లాలో నాలుగు ఎంపీటీసీ స్థానాలు తగ్గాయి. మద్దూర్, రెనివట్ల గ్రామాలు మద్దూర్ మునిసిపాలిటీలో విలీనం కావడంతో మద్దూర్‌లో రెండు, రెనివట్లలో ఒకటి, హకీంపేట, పోలేపల్లి కలిసి ఒక ఎంపీటీసీ స్థానాలు తగ్గాయి. దాంతో జిల్లాలో 140 నుంచి 136కు ఎంపీటీసీ స్థానాలు తగ్గాయి.

కొత్త మండలాల్లో ఎంపీటీసీ స్థానాలు ఇలా..

కొత్త మండలాలు కొత్తపల్లి, గుండుమాల్ ఎంపీటీసీ స్థానాలను పరిశీలించినట్లయితే కొత్తపల్లి మండలంలో నిడ్జింత, భూనీడు, గోకుల్‌నగర్, మన్నాపూర్, కొత్తపల్లి స్థానాలు ఉండగా, గుండుమాల్ మండలంలో బలభద్రాయపల్లి, గుండుమాల్-1, 2, కొమ్మూర్, అమ్మికుంట, బోగారం స్థానాలు ఉన్నాయి.

695 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

జిల్లాలో 695 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. 500 నుంచి 700 ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయనున్నారు. కిలో మీటర్ పరిధిలో ఒక పోలింగ్ కేంద్రం ఓటర్లకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోనున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం జిల్లాలో 4,67,217 మంది జనాభా ఉన్నారు. అందులో పురుషులు 2,33,758 మంది, స్త్రీలు 2,33,459 మంది ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా 3,94,567 మంది ఓటర్లు ఉన్నారు.

నేటి నుంచి లింగంపల్లి

ఎల్లమ్మ జాతర

● రేపు ప్రధాన ఘట్టం

పెద్ద బోనంకుండ ఊరేగింపు

నారాయణపేట, రూరల్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట జిల్లా లింగంపల్లి ఎల్లమ్మ జాతర ఉత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. మొదటి రోజు ఎల్లమ్మ దేవతను ఊరేగించనున్నారు. మంగళవారం ప్రధాన ఘట్టం పెద్ద బోనంకుండను ఊరేగించనున్నారు. ఈ వేడుకలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొననున్నారు. ఈ ఉత్సవాలకు జిల్లా నలుమూలల నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర నుంచి వేలాది మంది భక్తులు తరలి రానున్నారు. ఐదు మంగళవారాల పాటు ఉత్సవాలు కొనసాగనున్నాయి. పెద్దబోనం కుండ ఊరేగింపులో అమ్మవారి భక్తురాలు సాయమ్మ నోటికి వేసే తాళం దృశ్యాన్ని చూసేందుకు భక్తులు పోటీ పడతారు. కోడి పుంజు, బోనంకుండ, వేప మండలాలు, పసుపు కొమ్ములతో అమ్మవారికి నైవేద్యం సమర్పిస్తారు. ఈ సందర్భంగా నాటు కోళ్లకు డిమాండ్ నెలకొంది. ఉత్సవాల సందర్భంగా నారాయణపేట నుంచి లింగంపల్లి వరకు ప్రత్యేక బస్సులను నడపనున్నారు.



లింగంపల్లి ఎల్లమ్మ అమ్మవారు



ఎల్లమ్మ ఆలయం

డీసీసీబీ మాజీ చైర్మన్ ఇంట్లో స్పీకర్

మాజీ రెవెన్యూ మంత్రి దివంగత కమతం రాంరెడ్డి తనయుడు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ మాజీ అధ్యక్షుడు కమతం శ్రీనివాస్‌రెడ్డి స్వగృహంలో నిర్వహించిన సత్యనాయణ స్వామి వ్రతంలో రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ పాల్గొన్నారు. ఆయనతో పాటు పరిగి ఎమ్మెల్యే టీ.రామోహన్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఉన్నారు. కమతం రాంరెడ్డితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

- మహమ్మదాబాద్



ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం

వర్కర్స్ కావలెను.

వెల్డర్స్ మరియు గ్యాస్‌కట్టర్స్ పనిచేయుటకు అనుభవజ్ఞులైన వర్కర్స్ కావలెను. సంప్ర : స్టార్ ఇంజనీరింగ్ వర్క్, గద్వాల. సెల్: 9440425303, 9515521271

AJJ:

శ్రీ దుర్గాదేవి జ్యోతిష్యాలయం

■ పండిత్ ఎస్.ఆర్.జోషి గారు ఫోన్ ద్వారా మీ అనేక సమస్యలకు పరిష్కారం చెప్పగలరు. స్త్రీ పురుషులకు ఎటువంటి సమస్యలు ఉన్న ఫోన్ ద్వారా పరిష్కార మార్గం చెప్పబడును. సంప్ర॥ సెల్: 8978229034

AJO-211374

జ్యోతిష్యం చెప్పబడును

సమ్మక్క - సారక్క పూజారి కోయదొర లక్ష్మణరాజు పేస్ రీడింగ్ (ముఖము చూచి జ్యోతిష్యం) చెప్పబడును. సంప్రదించండి: సెల్: 63696 84174

Ajc-000

ANDHRA JYOTHI CLASSIFIEDS

ప్రతి 4లైన్లకు 200/- రూ॥

3+1 Scheme

ప్రతి అదనపు లైను 4.5/- రూ॥

9985411175
9550413644

ఆంధ్రజ్యోతి

ఆఫీస్ : తిరుమలహిల్స్, మయూరి సర్కిల్, గ్రా॥ అప్పన్నపల్లి, మహబూబ్‌నగర్

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

బహిరంగ ప్రకటన

ICICI Bank

సమోధిత కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పద్రా రోడ్, వడోదర - 390 007
కార్పొరేట్ కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

బంగారు ఆభరణాల సౌకర్యం నిమిత్తం ICICI బ్యాంక్ లిమిటెడ్ (ICICI బ్యాంక్) నుండి పొందిన (సౌకర్యం) తమ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలకు నోటీసు జారీచేయడమైనది. వారు బకాయిని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలు ఫిబ్రవరి 20, 2025న ఇ-వేలం వేయడానికి మాకు తప్పనిసరి అయ్యింది. ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే ఖాతాను కొలగించడానికి/ ఇ-వేలం తేదీని మార్పు చేయడానికి ICICI బ్యాంక్‌కు అధికారం ఉంది. వేలం - https://gold.samil.in ఆన్‌లైన్‌లో మ.12:30 గం. నుండి మ.3:30 గం. మధ్య నిర్వహించబడుతుంది. సవివరమైన నియమ నిబంధనల కోసం పైన పేర్కొన్న వెబ్‌సైట్‌కు లాగిన్ అవండి. మరణించిన రుణగ్రహీత విషయంలో, వారి న్యాయవారసులకు అన్ని నియమ నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నెం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: [illegible]	
220062001396	[illegible]
220062001397	[illegible]
220062002039	[illegible]
220062002047	[illegible]
శాఖ పేరు: [illegible]	
089562011234	[illegible]
089562012491	[illegible]
శాఖ పేరు: [illegible]	
279962002367	[illegible] శ్రీధర్ గౌడ్
శాఖ పేరు: [illegible]	
220262000811	[illegible]
శాఖ పేరు: [illegible]	
221062002744	[illegible] చంద్రశేఖర్ రెడ్డి
221862002777	[illegible] చంద్రశేఖర్ రెడ్డి
శాఖ పేరు: [illegible]	
092062002217	[illegible]
092062010694	శంకర్ లాల్ [illegible]
092062015819	[illegible]
శాఖ పేరు: [illegible]	
774162000868	[illegible]
శాఖ పేరు: [illegible]	
362962005774	[illegible] రంజిత్ కుమార్
362962005363	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-[illegible]	
197462001232	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్- [illegible]	
720462000623	[illegible]

రుణ ఖాతా నెం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: హైదరాబాద్-ప్రగతి నగర్ II	
457262000175	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్- [illegible]	
111062002533	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-[illegible]	
027062008361	[illegible]
శాఖ పేరు: [illegible]	
280862008615	[illegible]
శాఖ పేరు: [illegible]	
070362016792	[illegible]
శాఖ పేరు: [illegible]	
069062018520	[illegible]
శాఖ పేరు: [illegible]	
220562001048	[illegible]
శాఖ పేరు: [illegible]	
180562003764	[illegible]
శాఖ పేరు: [illegible]	
068962032445	[illegible]
068962032449	[illegible]
శాఖ పేరు: [illegible]	
220805001573	[illegible] చంద్రశేఖర్
శాఖ పేరు: [illegible]	
749262002342	[illegible]
శాఖ పేరు: [illegible]	
068362016493	[illegible]
068362018250	[illegible]

రుణ ఖాతా నెం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: రామచంద్రాపురం-మెదక్	
279505002507	[illegible]
శాఖ పేరు: [illegible]	
069162022839	[illegible]
శాఖ పేరు: [illegible]	
221162001701	శ్రీకాంత్ [illegible]
శాఖ పేరు: [illegible]	
363262001966	[illegible]
శాఖ పేరు: [illegible]	
280762008123	[illegible] నరేష్
శాఖ పేరు: [illegible]	
132062003097	[illegible]
132062003248	[illegible]
శాఖ పేరు: [illegible]	
222462001187	[illegible]
222462001154	[illegible]
శాఖ పేరు: [illegible]	
131105014632	[illegible]
131162008754	[illegible]
131162020656	[illegible] వెంకటయ్య
131106021425	[illegible] మహేష్
131162022960	[illegible]
శాఖ పేరు: [illegible]	
164962000559	[illegible]
శాఖ పేరు: [illegible]	
253062001704	[illegible]

తేదీ: 10.02.2025

ప్రదేశము : మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, సూర్యాపేట, జనగాం, హన్మకొండ, జయశంకర్ (భూపాల్‌పల్లి), మహబూబాబాద్, సిద్దిపేట్, సంగారెడ్డి, హైదరాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, రాజన్న (సిరిసిల్ల), జగిత్యాల, మహబూబ్‌నగర్, జోగులాంబ (గద్వాల్), నాగర్‌కర్నూల్, వనపర్తి, నిజామాబాద్, కామారెడ్డి

సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

సైన్స్ ఫిక్షన్ రచయితకు అబ్దుల్ కలాం అవార్డు

- సైన్స్‌లో నిగూఢ అంశాలపై విశ్లేషణలకు గుర్తింపు

- డాక్టర్ ప్రతాప్ కౌటిల్యకు పురస్కారం



విశాఖపట్టణంలోని సెంట్రల్ లైబ్రరీలో డాక్టర్ చిన్నారావు సోషల్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులచే సైన్స్‌లో చేసిన కృషికి అవార్డు అందుకుంటున్న డాక్టర్ ప్రతాప్ కౌటిల్య

బిజినేపల్లి, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): సైన్స్, సాహిత్యంలో రెండు దశాబ్దాలుగా వివిధ రచనల ద్వారా సైన్స్‌లోని నిగూఢ అంశాలను విశ్లేషణాత్మకంగా పరిశోధిస్తున్న సాహితీవేత్త డాక్టర్ ప్రతాప్ కౌటిళ్యకు ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ అవార్డు ఆదివారం అందుకున్నన్నారు. ప్రతీ యేటా డాక్టర్ చిన్నారావు వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వారికి అందించే ఈ అవార్డును ప్రతాప్ కౌటిల్యకు అందజేశారు. సైన్స్‌లో చేసిన కృషిని గుర్తించి ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ అవార్డుల ప్రదానోత్సవం చేసి ప్రశంసాపత్రం, మెమెంటో అందజేసి ప్రోత్సహించారని ప్రతాప్ కౌటిల్ల సంతోషం వ్యక్తం చేశారు. వరుసగా రెండో ఏడాది కూడా ఈ అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని, అవార్డు ఇచ్చి సత్కరించిన నిర్వాహకులు డాక్టర్ దోమన చిన్నారావు, డాక్టర్ ఆలపాటిలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతాప్ కౌటిల్యను తెలంగాణ మల్టీ జోనల్ ఉన్నత విద్యా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ డీఎస్ఆర్ రాజేందర్ సింగ్, కుటుంబ సభ్యులు ఉపాధ్యాయులు సునీత, ఎస్వీ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, గ్రామస్థులు అభినందించారు. పాపులర్ సైన్స్‌లో ఆయన చేసిన రచనలు ఎంతో ఆలోచనలను రేకెత్తించేవిగా, నూతన ఆవిష్కరణలకు మార్గదర్శంగా, రాబోయే కొత్త తరాల శాస్త్రవేత్తలకు ఈయన సైన్స్ ఫిక్షన్ రచనలు ఎంతో ఉపయోగపడుతాయని మల్టీజోనల్ ఉన్నత విద్యాజాయింట్ డైరెక్టర్ డీఎస్ఆర్ రాజేంద్రసింగ్ కొనియాడారు. భవిష్యతులో సైన్స్‌లో మానవాళికి ఉపయోగపడే ఎన్నో రచనలు, ఆవిష్కరణ చేయాలని ఆకాంక్షించారు.

కొత్తకోటలో భక్తి పారవశ్యం



ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డికి భవాని మాత ప్రతిమను అందజేస్తున్న నిర్వాహకులు

కొత్తకోట, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని అంబా భవాని ఆలయంలో మూడు రోజుల పాటు కొనసాగుతున్న పూజల సందర్భంగా కొత్తకోట ప్రజలు భక్తి పారవశ్యంలో మునిగారు. శనివారం శిఖర కలశాలను శోభాయమానంగా ఆలయం వరకు తీసుక రాగా ఆదివారం వేదపండితులు విగ్రహాలకు ప్రతిష్ఠాంగ అభిషేకాలు, శిలా ప్రతిమ సంస్కారాలు, ధాన్యదివాసం, రత్నాధివాసం, పంచామృతాధి, పంచగవ్యాధి వాసము, నానావిధి పిష్ఠలేపనాధివాసం, పంచపల్లవాధివాసం, పుష్పాదివాసం, కుంభపూజ, అధివాసాంగ హోమం, వాస్తు హోమం, క్షేత్రపాలక హోమం, యోగిని హోమం, చండీహోమం పూజలు నిర్వహించి మహా మంగళహారతితో భక్తులకు తీర్థప్రసాదలు అందజేశారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు ఆలయ నిర్వాహకులు మహేష్, రాఘవేంద్ర ప్రసాద్, అనీల్ కుమార్ అన్నదానం చేశారు.

బంధువులతో కళకళలాడుతున్న కుటుంబాలు ..

భవానీ ఆలయంలో 83 ఏళ్ల తర్వాత జరుగుతున్న ధ్వజస్తంభం ప్రతిష్ఠ సందర్భంగా ప్రతి కుటుంబం ఇంటి ఆడపడుచులను బంధువులను ఆహ్వానించారు. కుటుంబాలు బంధువులతో కళకళలాడుతున్నాయి. బంధుగణంతో ఆలయానికి చేరుకొని మాతను దర్శించుకొని పూజలు చేస్తున్నారు. అలాగే ధ్వజస్తంభానికి జరిగిన ధాన్యాధివాస పూజల్లో పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, నాయకులు ..

ఆలయంలో జరుగుతున్న ప్రత్యేక పూజల సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి భవాని మాతను దర్శించుకున్నారు. అలాగే భక్తులు చండీహోమ పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారి ఎమ్మెల్యేచే ప్రత్యేక పూజలు చేయించారు. ఆయన వెంట నాయకులు ప్రశాంత్, గొల్లబాబు, వెంకటనారాయణ, కృష్ణారెడ్డి, బీచుపల్లి యాదవ్, శ్రీనివాసులు, శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, మహదేవన్‌గౌడ్, వెంకటేశ్వర్‌రెడ్డి, సుభాష్, మోహన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంకిన నీరు

● ఇబ్బందుల్లో రైతులు

(5వ పేజీ తరువాయి)



అమరచింత శివారులో సాగవుతున్న వరి పంట

వరకు కేవలం 20వేల ఎకరాలకే సాగునీటి వారబందీ పద్ధతి ద్వారా విడుదల చేయాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. కుడి కాలువ కింద మరో 15వేల ఎకరాలకు, అనధికారికంగా మారో 10 వేల ఎకరాలలో రైతులు వరి సాగు చేసినట్లు తెలిసింది. మొత్తానికి 35 వేల ఎకరాలకు వారబందీ పద్ధతిలో సాగునీరు విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టు ద్వారా సోమవారం నుంచి గురువారం వరకు నీటిని విడుదల చేసి శుక్రవారం నుంచి ఆదివారం వరకు నిలిపి వేస్తున్నారు.

● జూరాల ప్రాజెక్టులో తగ్గుతున్న నీటి మట్టం

జూరాల ప్రాజెక్టులో దినదినం నీటి నిల్వ శాతం తగ్గుతూ వస్తున్నది. ప్రాజెక్టులో ప్రస్తుతం 1.78 టీఎంసీల నీటి నిల్వ మాత్రమే ఉంది. ప్రధాన కుడి కాలువ ద్వారా 430 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 640 క్యూసెక్కుల నీటిని పంట సాగుకు అధికారులు విడుదల చేస్తున్నారు.

● ఆందోళనలో రైతులు

ఒకవైపు అధికారులు ఎడమ కాలువ పరిధిలో 20వేల ఎకరాలకు సాగునీటిని వారబందీ పద్ధతిలో విడుదల చేస్తున్నప్పటికీ యాసంగి రైతుల్లో మాత్రం దినదినం ఆందోళన పెరుగుతూ వస్తోంది. ప్రధానంగా జూరాల ప్రాజెక్టులో నీటి నిల్వ శాతం తగ్గుతూ రావడమే రైతుల ఆందోళనకు కారణమని చెప్పవచ్చు. యాసంగి పంట చివరి వరకు సాగునీటిని అందించి తమను ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

● కర్ణాటక ప్రభుత్వంపైనే ఆశలు

జూరాల ప్రాజెక్టులో దినదినం అడుగంటుతున్న నీటి శాతంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. యాసంగి పంటకు సాగునీరు, వేసవిలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలకు తాగునీటి విడుదలపై స్పందించిన జిల్లా మంత్రి ఎమ్మెల్యేలు జూరాల ప్రాజెక్టులో ఖాళీ అవుతున్న నీటిపై కదం తొక్కారు. గత వారం మంత్రితో పాటు జిల్లా ఎమ్మెల్యే ప్రత్యేకంగా కర్ణాటక వెళ్లి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిని కలిశారు. యాసంగి పంటకు చివరి వరకు నీటి విడుదలతో పాటు వేసవిలో నీటి అవసరాలపై వారికి వివరించారు. 6 టీఎంసీల నీటిని దిగువకు వదలాలని కోరారు. దీంతో కర్ణాటక ప్రభుత్వం నీటి విడుదలపై హామీ ఇచ్చినట్లు తెలిసింది. దీంతో యాసంగి రైతులు, ప్రజలు కర్ణాటక ప్రభుత్వం వదులుతున్న నీటిపైనే పూర్తి ఆశలు పెట్టుకున్నారు.

నిల్వలు తగ్గుతున్న మాట వాస్తవమే..

ఈ విషయంపై జూరాల ప్రాజెక్టు అధికారి జుబేర్ అహ్మద్‌ను 'ఆంధ్రజ్యోతి' సంప్రదించగా, జూరాల ప్రాజెక్టు నీటి నిల్వలు తగ్గుతున్న విషయం వాస్తవమేనన్నారు. మంత్రితో పాటు ఎమ్మెల్యేలు కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడినట్లు చెప్పారు.

ఎగువ నీటి విడుదల అయితే సమస్య ఉండదన్నారు. ప్రాజెక్టులోని నీటిని వృధాగా పోకుండా చూసుకోవాలన్నారు. సమస్యను అదిగమిస్తామని వివరించారు.

యాసంగి పంట చివరి వరకు నీరు ఇవ్వాలి



జూరాల ప్రాజెక్టుకు కూతవేటు దూరంలో ఉన్న నందిమల్ల గ్రామంలో తమ 8 ఎకరాల పొలంలో యాసంగి పంట సాగు చేశాం. ప్రాజెక్టులో నీళ్లు దినదినం తగ్గుతున్నాయి. అధికారులు సమన్వయంతో యాసంగి పంట చివరి వరకు నీళు అందే విధంగా చర్యలు తీసుకోవాలి. వారబందీతో పాటు మిగతా రోజుల్లో మోటార్లకు అందే విధంగా నీటిని కొంతైనా వదలాలి.

- ప్రదీప్‌రెడ్డి, రైతు, నందిమల్ల

ఆధ్యాత్మిక శోభ

- శివయ్యకు సహస్ర కలశాభిషేకం

- వేలాదిగా తరలివచ్చిన భక్తజనం



ఆలయంలో శివలింగాకారంలో ఏర్పాటు చేసిన కలశాలు

అలంపూరుచౌరస్తా, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): ఉండవల్లి మండల కేంద్రం శివ నామస్మరణంతో మారుమోగింది. అఖిల భారత అయ్యప్పదీక్ష ప్రచార సమితివారి ఆధ్వర్యంలో హరిహర సుత మణికంఠ అయ్యప్పస్వామి ఆలయ ట్రస్ట్ వారు, లోక కల్యాణార్థం ఉండవల్లి మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయంలో వెలసిన ఉమా రామలింగేశ్వరస్వామి వారికి ఆదివారం సహస్ర కలశాభిషేక మహోత్సవం నిర్వహించారు. ఉదయం నుంచి ప్రారంభం అయిన ఈ కార్యక్రమానికి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. కలశాలను తలపై పెట్టుకుని శివనామస్మరణంతో వీధులలో ఊరేగింపుగా 1008 కలశాలతో ఆలయానికి చేరుకున్నారు. దీంతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఆలయంలో వేదపండితులు నిర్వహించిన గణపతిపూజ, పుణ్యాహవచనం, మహన్యాసం, రుద్రస్నానార్చన, పంచామృతాభిషేకం తదితర కార్యక్రమాల అనంతరం ప్రత్యేక పూజలతో స్వామివారికి కలశాలు సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ, మహా మంగళ హారతితో పాటు అన్నదానం ఏర్పాటు చేశారు.

వైభవంగా ఉమామహేశ్వర కల్యాణం

గద్వాల టౌన్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి) : గద్వాల పట్టణంలోని కుంటవీధి రాయచూర్ మఠం శ్రీకంఠేశ్వర శివాలయంలో ఆదివారం ఉమామహేశ్వర కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. ఈ ఆలయంలో ప్రతి ఏటా మాఘశుద్ధ ద్వాదశిన స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. 46వ కల్యాణోత్సవాన్ని నిర్ణయించిన ముహూర్తం మేరకు హాలహర్వి శంకర్ బృందం అర్చకుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. కల్యాణోత్సవాన్ని పురస్కరించుకుని స్వామివారికి రుద్రాభిషేకం, రుద్రహోమం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. సాయంత్రం పార్వతీ పరమేశ్వరుల రథోత్సవాన్ని శివమాలధారుల ఆధ్వర్యంలో స్వామి ఉత్సవమూర్తులతో రథోత్సవం నిర్వహించారు. రథోత్సవానికి ముందు వీరశైవుల సంప్రదాయ నందికోల సేవలు నిర్వహించారు. కల్యాణోత్సవంలో మఠం ఎర్రిస్వామి, మఠం సిద్ధయ్య దంపతులు పాల్గొనగా, కార్యక్రమంలో మఠం చంద్రశేఖరయ్య, మఠం రాజశేఖరయ్య, వీరశైవ సంఘమం ప్రతినిధులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.



ఉమామహేశ్వరుడికి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు, పాల్గొన్న దంపతులు

అభయారణ్యంలో పకడ్బందీగా ప్లాస్టిక్ నియంత్రణ

- తెలంగాణ చీఫ్ సెక్రటరీ శాంతికుమారి

దోమలపెంట, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): అమ్రాబాద్ అభయారణ్యంలో, పరిసర గ్రామాల్లో ప్లాస్టిక్ నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని తెలంగాణ చీఫ్ సెక్రటరీ శాంతికుమారి అన్నారు. ఆదివారం ఆమె శ్రీశైలంభ్రమరాంబ, మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. తిరుగు ప్రయాణంలో దోమలపెంటలోని అటవీశాఖ వన మయూరి అతిథి గృహానికి వచ్చారు. ఆమెకు అమ్రాబాద్ డివిజన్ ఇన్‌చార్జి ఎఫ్‌డీ శివాల రాంబాబు, డీఎఫ్‌వో రోహిత్ గోపిడీ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్రాబాద్ అభయారణ్యంలో పూర్తి స్థాయిలో ప్లాస్టిక్ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా వేసవిలో చెలరేగే మంటలను అదుపు చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని అటవీశాఖ అధికారులకు సీఎస్ సూచించారు. దోమలపెంట ఎఫ్ఆర్‌వో గురుప్రసాద్ అటవీశాఖ అధికారులు ఉన్నారు.

కడుపు నొప్పితో ఆస్పత్రిలో చేరిన వ్యక్తి మృతి

- డాక్టర్ల నిర్లక్ష్యం అంటూ బాధిత కుటుంబ సభ్యుల ఆందోళన



ఆందోళన చేస్తున్న బాధిత కుటుంబ సభ్యులు, సీపీఐ, సీపీఎం నాయకులు

హయత్‌నగర్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): కడుపు నొప్పి, గ్యాస్ట్రిక్ సమస్యతో బాధపడుతూ ఆస్పత్రిలో చేరిన వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదిభట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని తుర్కయంజాల్‌లో చోటు చేసుకుంది. దీంతో డాక్టర్ల నిర్లక్ష్యమే కారణమంటూ ఆదివారం ఉదయం బాధితుని కుటుంబ సభ్యులు, సీపీఎం, సీపీఐ నాయకులు ఆస్పత్రి ఎదుట ఆందోళన చేశారు. బాధిత కుటుంబానికి రూ.50 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం పాల్కపల్లి గ్రామానికి చెందిన గజ్జి సత్యంగౌడ్(46) కొంత కాలంగా కుటుంబ సభ్యులతో కలిసి తుర్కయంజాల్‌లోని శ్రీరాంనగర్‌కాలనీలో అద్దెకు ఉంటున్నాడు. సత్యం తాపీ మేస్త్రీగా పనిచేస్తున్నాడు. శనివారం సత్యంగౌడ్‌కు కడుపులో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు తుర్కయంజాల్‌లోని ఓ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిలో చేర్పించారు. దీంతో డాక్టర్లు రాత్రి అంతా చికిత్స అందించారు. తెల్లవారే సరికి సత్యంగౌడ్ మృతి చెందినట్లు డాక్టర్లు చెప్పారు. దీంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రికి చేరుకుని డాక్టర్లను నిలదీశారు. గుండెపోటు రావడం వల్ల చనిపోయాడని డాక్టర్లు తెలిపారు. సమాచారం అందుకున్న సీపీఎం, సీపీఐ నాయకులు ఓరుగంటి యాదయ్య, డి.కిషన్ అక్కడికి చేరుకుని బాధితులకు అండగా నిలబడ్డారు. ఆస్పత్రి యాజమాన్యం రాకపోవడంతో బంధువులతో కలిసి ఆస్పత్రి ఎదుట ఆందోళన చేశారు. ఆస్పత్రిలో బైఠాయించారు. బాధిత కుటుంబానికి రూ.50లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సరైన డాక్టర్లు లేని ఆస్పత్రిని మూసివేయాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులకు ఇక సంపూర్ణ ప్రోగ్రెస్ కార్డులు

(5వ పేజీ తరువాయి)

భాగంగా అందించనున్న హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులలో మాత్రం విద్యార్థి 360 డిగ్రీల్లో ఉండే పురోగతిని తెలియజేస్తుంది. విద్యార్థుల సామాజిక, శారీరక, మానసిక, భావోద్వేగ, పురోగతి, ఇష్టాఇష్టాలు ఉంటాయి. వాటితో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల ఎలా చదువుతున్నారు?, వారి అభిష్టం ఏంటి? వంటి వివరాలను పొందుపర్చాల్సి ఉంటుంది. అంతే కాకుండా విద్యార్థుల స్వీయ వ్యక్తీకరణను, విద్యార్థుల సామర్థ్యాలు ఉపాధ్యాయులు అంచనా వేసేందుకు ఇది ఉపయోగపడనుంది. ఇంటి వద్ద, పాఠశాల వద్ద విద్యార్థి స్థితిగతులను తల్లిదండ్రులు గమనించేలా, వారిని భాగస్వామ్యం చేసేలా సహకరిస్తుంది. విద్యార్థులను గమనించి, ఉపాధ్యాయులు అందించే పురోగతిని తెలుసుకొని, తల్లిండ్రులు పిల్లలను మార్చుకునేందుకు అవకాశం ఉంటుంది. విద్యార్థుల్లో ఉన్న మానసిక మార్పులను గమనించి, అందుకు తగ్గట్లుగా నడుచుకునేందుకు వీలుంటుంది. ఈ వివరాలన్నీ ఆన్‌లైన్‌లో కూడా పొందుపరచనుండటంతో.. పాఠశాల మారినా వేరే ఉపాధ్యాయులు వచ్చినా పిల్లల స్థితిగతులను సులభంగా తెలుసుకొని, అందుకు అనుగుణంగా బోధన చేసేందుకు అవకాశం ఉంటుంది.

జిల్లాల వారీగా పాఠశాలలు, విద్యార్థుల వివరాలు

జిల్లా	పాఠశాలలు	విద్యార్థులు
మహబూబ్‌నగర్	859	79,832
నారాయణపేట	511	70,601
జోగుళాంబ గద్వాల	472	71,520
నాగర్‌కర్నూల్	848	82,945
వనపర్తి	537	53,609

విద్యార్థుల సమగ్ర వివరాలు



హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డు ద్వారా విద్యార్థుల సమగ్ర వివరాలు ఉంటాయి. విద్యార్థుల సమవయస్కులు, తల్లిదండ్రులు నింపడానికి ప్రత్యేకంగా పేజీ ఉంటుంది. విద్యార్థుల అవగాహన, సున్నితత్వం, సృజనాత్మకత అంశాలపై ఉపాధ్యాయులు అకాడమిక్ వివరాలు తయారు చేస్తారు. నూతన విద్యా విధానం 2020లోని 5+3+3+4 స్థాయిలకు అనుగుణంగా రూపొందించబడింది. దీంతో విద్యార్థులకు అన్ని విషయాలు తెలుస్తాయి. ఈ ఏడాది నుంచే అమలయ్యే అవకాశం ఉంది.

- ప్రకాష్, రిసోర్స్ పర్సన్, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం, లోకిరేవు పీఎస్, నవాబ్‌పేట మండలం



సింగిల్‌విండో కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణ



నూతన సింగిల్‌విండో కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, తదితరులు

ఉదయం ఒకరు.. మధ్యాహ్నం మరొకరు..

● సింగిల్‌విండో కార్యాలయాన్ని వేర్వేరుగా ప్రారంభించిన ఎంపీ అరుణ, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మాగనూరు, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): మాగనూర్ మండల కేంద్రంలోని నల్లగట్టు మారెమ్మ దేవాలయం వద్ద నూతనంగా నిర్మించిన సింగిల్ విండో కార్యాలయాన్ని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదివారం వేర్వేరుగా ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే, డీసీసీబీ అధ్యక్షుడు మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు వెంకటరెడ్డితో కలిసి ప్రారంభించారు. తరువాత సమయంలో ఎంపీ అరుణ కార్యాలయాన్ని తిరిగి రెండో సారి ప్రారంభించారు. కార్యాలయాన్ని ఇద్దరు ప్రజాప్రతినిధులు ప్రారంభించడంతో రైతులు, ప్రజాప్రతినిధులు అయోమయంలో పడ్డారు. సమయానికి ఎంపీ రాకపోవడంతో ఎమ్మెల్యే కార్యాలయాన్ని ప్రారంభించి, శిలాఫలకాన్ని ఎంపీతో ప్రారంభింప చేయాలని అక్కడి అధికారులకు చెప్పి వెళ్లినట్లు కాంగ్రెస్ నాయకులు చెప్పారు. తీరా ఎంపీ అరుణ డీసీసీబీ చైర్మన్‌తో కలిసి మరోసారి సింగిల్‌విండో కార్యాలయాన్ని ప్రారంభించారు. ఇరువురు ఒకే కార్యాలయాన్ని రెండోసార్లు ప్రారంభించడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు చూస్తూ ఉండిపోయారు. కార్యాలయం ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ, ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వడంతో పాటు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, జడ్పీటీసీ మాజీ సభ్యుడు లక్ష్మారెడ్డి, శివరాంరెడ్డి, మాజీ సర్పంచులు రాజు, రవీందర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై ఎరువులు

ఎంపీ మాట్లాడుతూ రైతుల సంక్షేమ కోసం కేంద్ర ప్రభుత్వం సబ్సిడీపై ఎరువులు, క్రిమి సంహారక మందులు ఇస్తోందన్నారు. ఐదు ఎకరాల్లోపు భూమి ఉన్న రైతులకు కోళ్ల పెంపకం, పందుల పెంపకంపై 50 శాతం సబ్సిడీ ఇస్తుందన్నారు. ఎంపీ వెంట బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే సొంతింటి కల సాకారం



జిట్ట ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ న్యూటౌన్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి) : పేద ప్రజల సొంతింటి కలను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సాకారం చేశాడని, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం దివిటిపల్లిలోని కేసీఆర్ నగర్‌లోని డబుల్ బెడ్‌రూం ఇళ్ల ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన జిట్ట ఆంజనేయస్వామి విగ్రహం, ధ్వజస్తంభం, పోచమ్మ, నాభిశిల బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే అత్యధిక డబుల్ బెడ్‌రూం ఇళ్లను నియోజకవర్గంలో నిర్మించి పేదలకు అప్పగించడం జరిగిందన్నారు. గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, మండల అధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మన్యంకొండ బ్రహ్మోత్సవాల పోస్టర్ విడుదల

మహబూబ్‌నగర్ రూరల్: తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన మన్యంకొండ ఆలయాన్ని గత ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి చేశామని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మన్యంకొండ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలోనే మన్యంకొండ చెరువు అభివృద్ధి పనులు, ఆలయం వరకు డబుల్ లైన్ బీటీ రోడ్డు, బటర్‌ఫ్లై లైటింగ్, భక్తుల సౌకర్యార్థం 18 స్నానపు గదులు, అన్నదాన సత్రం, బస్సుల పార్కింగ్ కోసం బస్టాండ్ నిర్మించినట్లు తెలిపారు. రూ.2.50 కోట్లతో భక్తులకు ప్రత్యేక గదులు నిర్మించామన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: గిరిజనుల సమస్యలను పరిష్కారించాలని గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 12న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమం పోస్టర్‌ను ఆదివారం జిల్లా కేంద్రంలో శ్రీనివాస్‌గౌడ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్‌నాయక్, పాల్గొన్నారు.

బీజేపీది మతోన్మాద, విభజన రాజకీయం

● పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తున్న మోదీ ప్రభుత్వం

● దోపిడీ, పీడనలేని సమాజం కోసం పోరాటం చేద్దాం

● ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

● బిజ్వార్‌లో మాస్‌లైన్ నాయకుడు కర్నాటి యాదగరి సంతాపసభ



సంతాప సభలో మాట్లాడుతున్న ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

ఊట్కూర్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): దేశ ప్రజల సంక్షేమం, దేశాభివృద్ధి కన్నా దేశభక్తి ముసుగులో ప్రజల మధ్య మతోన్మాద విభజన రాజకీయాలే ఆయుధంగా మలుచుకుని బీజేపీ వివిధ రాష్ట్రాల్లో అధికారంలోకి వస్తున్నదని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు. శనివారం రాత్రి మండలంలోని బిజ్వార్ గ్రామంలో నిర్వహించిన మాస్‌లైన్ పార్టీ రాష్ట్ర నాయకుడు కర్నాటి యాదగిరి సంతాప సభలో ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా మత రాజకీయాలు చేసి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వస్తుందని చెప్పడానికి తాజాగా జరిగిన ఢిల్లీ, మహారాష్ట్ర, హరియాణ ఎన్నికల ఫలితాలే నిదర్శనం అన్నారు. మతం, కులాల ఆధారంగా ప్రజల మధ్య వైషమ్యాలు పెంచుతూ మతం మత్తులో పెట్టి దేశ సంపదను బడాబాబులకు, పెట్టుబడిదారులకు దోచి పెడుతున్నారని అన్నారు. బీజేపీ తన ఎజెండాను అమలు చేయడం కోసం మతం పేరిట ప్రజలను రెచ్చగొడుతున్నదని అన్నారు. ప్రజలను పాలక పార్టీల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న రేవంత్‌రెడ్డి ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయకుండా కాలం వెళ్లదీస్తున్నారని అన్నారు. కర్నాటి యాదగిరి విప్లవోద్యమ నిర్మాణంలో మూలస్తంభం లాంటి వాడని అన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం పనిచేయాలని అన్నారు. అంతకు ముందు రాష్ట్ర నాయకులు కృష్ణ, టీయుసీఐ రాష్ట్ర అధ్యక్షుడు వి.కృష్ణ, కార్యదర్శి సూర్యం, జిల్లా నాయకులు ఏ.సలీం, కిరణ్, కళేశ్వర్‌లు మాట్లాడారు కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, భగవంతు, రామాంజనేయులు, చెన్నప్ప, కృష్ణయ్య, వై.రాజు, భాస్కర్, మల్లేష్, ఎల్లప్ప, గోవర్ధన్‌రెడ్డి, ఈశ్వర్, చెన్నప్ప, చిన్నబాలు తదితరులున్నారు.

రైతులు 'ఓటీఎస్'ను వినియోగించుకోవాలి

మక్తల్‌రూరల్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): రైతులు వన్‌టైం సెటిల్‌మెంట్ వినియోగించుకోవాలని ఉమ్మడి పాలమూరు జిల్లా డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సూచించారు. ఆదివారం పేట జిల్లా మక్తల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 15వ తేదీ శనివారం వరకు రైతులకు వన్‌టైం సెటిల్‌మెంట్ సదుపాయం అందుబాటులో ఉందని, పెరిగిపోయిన బకాయిల క్లియరెన్స్ కోసం రైతులు ఓటీఎస్‌ను వినియోగించుకోవాలని సూచించారు. ఓటీఎస్‌తో అపరాధ రుసుములు లేకుండా సెటిల్‌మెంట్ చేసుకోవాలని తరువాత కొత్త రుణాలు మంజూరు చేయరనే భయం వద్దని అన్నారు. రైతులకు పొలం ఉంటే కొత్త రుణాలు మంజూరు చేస్తామని భరోసానిచ్చారు. ఇల్లు కట్టుకోవడానికి రూ.15 లక్షల వరకు రుణం ఇస్తున్నామని, వ్యవసాయ పనులకు సంబంధించి అభివృద్ధి పనుల కోసం రూ.10 లక్షల వరకు రుణాన్ని మంజూరు చేస్తున్నామని అన్నారు. విద్యార్థులు విదేశీ విద్య చదవాలి అనుకుంటే వారికి రూ.35 లక్షల వరకు రుణాన్ని ఇస్తున్నామని తెలిపారు.

క్రైం కార్నర్

ఆర్డీఎస్ కాలువలో మృతదేహం లభ్యం

అయిజ, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): ఆర్డీఎస్ ప్రధాన కాలువలో మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ వెంకటేశ్వరావు తెలిపారు. జోగుళాంబ గద్వాల జిల్లా అయిజ మండలంలోని ఉప్పల సమీపంలో మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కొట్టుకొచ్చినట్లు అందిన సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. అతని వయసు 45 ఉండొచ్చని తెలిపారు. ఎరుపు టీ షర్టు, తెల్లని ధోతి ధరించి ఉన్నట్లు పేర్కొన్నారు. చనిపోయి దాదాపు వారం గడిచి ఉంటుందని తెలిపారు. డాక్టర్‌ను పిలిపించి కాలువ ఒడ్డునే రాత్రి పోస్టుమార్టం నిర్వహించారు. అక్కడే అంత్యక్రియలలో భాగంగా పూడ్చి వేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ పేర్కొన్నారు.

నీరులేని బావిలో మహిళ..

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి) : నీరులేని బావిలో మహిళ మృతదేహం లభ్యమైంది. కొద్దిరోజుల క్రితమే చనిపోవడంతో శరీరం కుళ్లిపోయింది. రూరల్ పోలీసుల సమాచారం మేరకు మహబూబ్‌నగర్ మండలం మాచన్‌పల్లి శివారులోని పల్లె లింగయ్యగారి బావిలో ఆదివారం స్థానికులు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలికి చేరుకుని స్థానికుల సహాయంతో అతికష్టం మీద మహిళ మృతదేహాన్ని వెలికితీశారు. అయితే ఆమెకు సంబంధించి వివరాలేవీ తెలియలేదు. మాచన్‌పల్లి పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్ ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య


మధు (ఫైల్)

నవాబ్‌పేట, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి) : జీవితంపై విరక్తి చెందిన ఓ యువకుడు చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలంలోని గురుకుంటలో చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మధు (37) కొంత కాలంగా రోడ్డు ప్రమాదంలో తలకు గాయాలు కావడంతో మతిస్థిమితం కోల్పోయి గ్రామంలో ఖాళీగా తిరిగే వాడు. ఆదివారం ఉదయం గ్రామ సమీపంలోని వ్యవసాయ పొలంలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లి పద్మమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విక్రం తెలిపారు.

చేపలు పట్టేందుకు వెళ్లి యువకుడి మృతి

నవాబ్‌పేట, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి) : చేపల వల కాళ్లకు చుట్టుకుని యువకుడు మృతి చెందిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలంలోని చౌడూర్‌లో చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన ప్రకారం.. గ్రామానికి చెందిన పిట్ట రమేష్ (36) ఆదివారం మధ్యాహ్నం గ్రామ సమీపంలోని పెద్దచెరువు కట్టపై చేపలు పట్టేందుకు వెళ్లాడు. ఈక్రమంలో జారి చెరువులో పడగా, వల చుట్టుకుని మృతి చెందాడు. గమనించిన మేకల కాపరులు వెంటనే గ్రామస్థులకు ఇవ్వడంతో చెరువులోకి దిగి రమేష్ ఆచూకీ కోసం గాలించగా మృతదేహం లభ్యమైంది. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విక్రం తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి..

నాగర్‌కర్నూల్ క్రైం, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని ఉప్పల కృష్ణయ్య షాపు వద్ద నల్లవెల్లి రోడ్డులో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. వ్యక్తిని ఎవరైనా గుర్తు పడితే నాగర్‌కర్నూల్ పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

నీటి సంపులో పడి బాలుడు..

పాన్‌గల్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి) : ఇంటి ఎదుట ఆడుకుంటూ నీటి సంపులో పడి బాలుడు మృతి చెందిన ఘటన మండలంలోని వనపర్తి జిల్లా పాన్‌గల్ మండలం మాధవరావుపల్లిలోచోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన తెలుగు చెంది వినోద్, చెంది నందిని రెండవ కుమారుడు రుతురాజ్(1) నీటి సంపులో పడి మృతి చెందినట్లు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు.

సెల్‌ఫోన్ల దొంగ పట్టివేత

జడ్చర్ల, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి) : మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల కొత్త బస్టాండులో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఓ వ్యక్తిని ఆదివారం మధ్యాహ్నం ఆర్టీసీ అధికారులు పట్టుకున్నారు. అతన్ని ప్రశ్నించగా తనది యూపీ రాష్ట్రంలోని లక్నో ప్రాంతానికి చెందిన వాడినని, తన పేరు ఒమర్ అని వివరించినట్లుగా, సెల్‌ఫోన్‌లను దొంగిలించడానికి వచ్చినట్లుగా తెలిపాడు. అతని వద్ద ఐదు మొబైల్ ఫోన్‌లు ఉండడంతో వెంటనే సమాచారాన్ని జడ్చర్ల పోలీసులకు కంట్రోలర్ భగ్యనాయక్, విజిలెన్స్ సెక్యూరిటీ నర్సింహులు చేరవేశారు. అనంతరం అతని వద్ద ఉన్న మొబైల్స్‌ను పోలీసులకు అప్పగించారు.

రోకలిబండతో భార్యపై దాడి

- భర్తపై కేసు నమోదు

దామరగిద్ద, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి) : భార్యపై భర్త దాడికి పాల్పడిన ఘటన నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలంలోని నర్సాపూర్‌లో చోటు చేసుకుంది. ఎస్ఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. నర్సాపూర్ చెందిన జములప్ప కూతురు అనురాధను దామరగిద్దకు చెందిన వడ్ల సాయిబన్నకు ఇచ్చి 13ఏళ్ల క్రితం వివాహం జరిపించారు. వారిద్దరు తరుచూ గొడవ పడుతుండేవారు. ఇటీవల అనురాధ తన పుట్టింటికి వెళ్లింది. సాయిబన్న శనివారం ఉదయం నర్సాపూర్‌కు వెళ్లగా భార్యాభర్తలు గొడవ పడ్డారు. కోపానికి గురైన సాయిబన్న రోకలి బండతో అనురాధ తలపై కొట్టడంతో తీవ్ర గాయమైంది. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆదివారం తెలిపారు.

అమ్రాబాద్ అభయారణ్యంలో మంటలు

- 70 హెక్టార్లలో తగులబడిన అడవి


బ్లోయర్లతో మంటలు ఆర్పుతున్న ఫైర్ వాచర్లు

దోమలపెంట, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలోని, నల్లమల అమ్రాబాద్ అభయారణ్యంలో మంటలు చెలరేగాయి. దోమలపెంట రేంజ్ పరిధిలోని తాటిగుండాల సెక్షన్‌లో దూబోడు నార్త్ బీట్ తునికిమాన్ పెంట ప్రాంతంలో కంపార్ట్‌మెంట్ 181, 182లలో శుక్ర, శనివారాల్లో మంటలు చెలరేగాయి. దాదాపు 70 హెక్టార్ల విస్తీర్ణం వరకు అటవీ తగులబడింది. అటవీశాఖ అధికారులు, టైగర్ ట్రాకర్లు, ఫైర్ వాచర్లు 15 మందికి పైగా సిబ్బంది మంటలను ఆర్పేందుకు రెండు రోజుల పాటు అడవిలోనే ఉండాల్సి వచ్చిందని దోమలపెంట రేంజర్ గురుప్రసాద్ తెలిపారు. శనివారం రాత్రి వరకు అదుపులోకి వచ్చాయని చెప్పారు. పునరావృతం కాకుండా పెట్రోలింగ్ నిర్వహిస్తామన్నారు. ఉద్దేశపూర్వకంగా నష్టం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

యాత్రికులకు కనిపించిన పెద్దపులి

మన్ననూర్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి) : పులుల ఆవాసానికి నెలవైన నాగర్‌కర్నూలు జిల్లా అమ్రాబాద్ అభయారణ్యంలో శ్రీశైలం వెళ్లే యాత్రికులకు ఆదివారం మధ్యాహ్నం పెద్దపులి కనిపించింది. హైదరాబాద్ నుంచి కొందరు శ్రీశైలం వైపు కారులో వెళ్తున్న క్రమంలో మల్లాపూర్ పెంటకు వెళ్లే దారిలో చెట్లపొదల్లో పరుగులు తీస్తూ ఉన్న పెద్దపులి కొన్ని క్షణాల పాటు కనిపించింది. దృశ్యాన్ని సెల్‌ఫోన్‌లో వీడియో తీసుకొని సంబురపడ్డారు. ఇటీవల కాలంలో నాలుగైదు సార్లు సఫారీ పర్యాటకులతో పాటుగా, అటవీ సిబ్బందికి మన్ననూరు రేంజ్‌లో పెద్దపులులు కనిపించాయి. అమ్రాబాద్ అడవుల్లో పులుల సంరక్షణకు అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిన కారణంగానే సంఖ్య క్రమేపి పెరుగుతోంది.

కన్నీరు పెట్టిస్తున్న మిర్చి ధర

- పెరిగిన పెట్టుబడి తగ్గిన రాబడి
- మద్దతు ధర కల్పించాలని కోరుతున్న రైతులు
- రెండేళ్లుగా అప్పుల ఊబిలోకి మిర్చి రైతులు
- నాగర్‌కర్నూల్ వ్యాప్తంగా 5,146ఎకరాల్లో సాగు


తాడూరు మండలం గుంతకోడూరు సమీపంలో సాగు చేసిన మిర్చి పంట

తాడూరు/చిన్నచింతకుంట, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి) : ఎన్నో ఆశలతో మిర్చి పంట సాగు చేసిన రైతులకు ఈ ఏడాది కూడా చేదు అనుభవం ఎదురైంది. పంట దిగుబడి గణనీయంగా పడిపోవడంతోపాటు మిర్చికి బహిరంగ మార్కెట్‌లో ఆశించిన ధర లేకపోవడం అన్నదాతల కంట కన్నీరు తెప్పిస్తుంది.

5,146 ఎకరాల్లో సాగు

నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 2024-25లో 5,146 ఎకరాల్లో మిర్చి సాగు చేశారు. ప్రధానంగా అమ్రాబాద్ మండలంలో 1,137ఎకరాలు, తాడూరు మండలంలో 1,030ఎకరాలు సాగు చేశారు. తిమ్మాజిపేటలో 738, తెలకపల్లిలో 698, బిజినేపల్లిలో 458, పదర 532 ఎకరాల్లో సాగు చేయగా మిగిలిన మండలాల్లో 100లోపు ఎకరాల్లో సాగు చేశారు. ఈ సంవత్సరం మిరప పంట సాగు చేసిన రైతులకు ఆది నుంచి అన్ని కష్టాలే ఎదురయ్యాయి. కొత్త రకాల తెగుళ్ల మిర్చి పంటపై దాడి చేయడంతో ఎకరాకు 25 నుంచి 40 క్వింటాళ్ల రావాల్సిన పంట అమాంతం ఐదు క్వింటాళ్ల నుంచి పది క్వింటాళ్ల మధ్యలోనే దిగుబడులు వచ్చాయి. ఇందుకు తోడుగా రెండేళ్ల క్రితం బహిరంగ మార్కెట్‌లో ఒక్కొ క్వింటాల్ మిర్చికి రూ.20వేల నుంచి రూ.27వేల వరకు ధర పలుకుగా ప్రస్తుతం రూ.8 వేల నుంచి రూ.12వేల లోపు మాత్రమే ధర పలుకుతుంది. ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు, రైతు కూలీలు, అరక వంటి అన్ని ఖర్చులతో చెప్పుకోలేని పరిస్థితులు నెలకొంటున్నాయంటూ ఆవేదన చెందుతున్నారు.

చిన్నచింతకుంటలో రెండు వేల ఎకరాల్లో సాగు


ఏదులాపూర్ శివారులో మిరప కల్లం వద్ద కూలీలు

చిన్నచింతకుంట మండలంలో ఏదులాపూర్, మద్దూరు, పర్దీపూర్, వడ్డెమాన్, దమాగ్నాపూర్, ఉంద్యాల, అమ్మాపూర్ గ్రామాల్లో రైతులు మిరపను సాగు చేశారు. కేవలం ఏదులాపూర్ శివారులోనే దాదాపు 400 ఎకరాల్లో పండించారు. అయితే మండలం మొత్తంగా దాదాపు 2వేల ఎకరాల్లో మిరపను రైతులు సాగు చేశారు. మిరపను ఏరివేసేందుకు కూలీల ఖర్చులకు కూడా లేని పరిస్థితి మారిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కూలీకి రూ.300 నుంచి 400 వరకు ఇస్తున్నామని, వారికి ఆటోల సాయంతో తీసుకువస్తున్నామని వాపోయారు.

అప్పులే మిగిలాయి



గతేడాది నుంచి ఈ ఏడాది వరకు మిర్చి పంట సాగు చేస్తున్న మాకందరికీ అప్పులు తప్ప ఏమీ మిగలలేదు. పంట దిగుబడి సైతం ఆశించిన స్థాయిలో లేకపోవడంతోపాటు మార్కెట్‌లో ధర పడిపోయింది. ఎండు మిరపకాయలను కొనేవారే లేరు. రెండేళ్లుగా ఇదే పరిస్థితి. మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకుని మద్దతు ధర కల్పించాలి.

- లక్ష్మమ్మ, తాడూరు

తీవ్రంగా నష్టపోయాం



నేను ఐదు ఎకరాల్లో మిరప సాగు చేశాను. ఎకరాకు రూ.2.50లక్షల వరకు పెట్టుబడి పెట్టాను. ఇప్పుడు ధరలేక నష్టాల్లో కూరుకుపోయాం. క్వింటాల్‌కు ప్రస్తుతం రూ.11వేల ధర ఉంది. గతేడాది రూ.18వేల నుంచి రూ.24 వేలకు ధర పలికింది.

-వీరారెడ్డి, రైతు, ఏదులాపూర్

రూ.8 లక్షలు పెట్టాను



నేను రూ.8లక్షల వరకు పెట్టుబడి పెట్టాను. మార్కెట్లో ధరలేని కారణంగా సగం వరకు కూడా డబ్బులు వచ్చే పరిస్థితి లేదు. ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి.

- నర్సింహులుగౌడు, రైతు, ఏదులాపూర్

నవీన్‌కుమార్ మృతిపై రెండో రోజు విచారణ

- ట్రాన్స్‌జెండర్ పల్లవి, తమ్ముడిని మరోమారు అదుపులోకి
- కాల్‌డేటాపై ఆరా?

గద్వాల క్రైం, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): ఇటీవల నెమలికంటి నవీన్‌కుమార్ మృతి జిల్లాలో చర్చనీయంగా మారింది. మొదట నవీన్‌కుమార్, ట్రాన్స్‌జెండర్ కాలనీవాసులుగా, తర్వాత వారిద్దరు సన్నిహితంగా ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఇప్పుడు ఏకంగా గతేడాది వివాహం అయినట్లు వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అంతవరకు బాగానే ఉన్నా.. కడుపునొప్పి వస్తేనే పురుగుమందు తాగాల్సిన అవసరం ఏముందనే కోణంలో, ఆ పురుగుమందు కూడా నవీన్ కుమార్ తండ్రి సమాధి పక్కనే తాగడం అనుమానాలకు తావిస్తుంది. రెండు రోజుల క్రితం చికిత్స పొందుతూ నవీన్‌కుమార్ మృతి చెందడంతో తల్లి ఫిర్యాదు మేరకు ట్రాన్స్‌జెండర్ పల్లవి అలియాస్ రవి, ఆమె తమ్ముడు నరేశ్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు శనివారం ఇద్దరిని విచారించారు. మృతుడి ఒంటిపై గాయాలు ఉన్నట్లు బంధువులు ఆరోపించారు. దీంతో పోలీసులు విచారణ అనంతరం శనివారం రాత్రి డీఎస్పీ కార్యాలయానికి తరలించినట్లు విశ్వసనీయంగా తెలుస్తుంది.

తాజాగా ఆదివారం పల్లవి, తమ్ముడు నరేశ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సీఐ టంగుటూరి శ్రీను తెలిపారు. ముఖ్యంగా నవీన్‌కుమార్, పల్లవి, నరేశ్ కాల్‌డేటాను పూర్తిస్థాయిలో పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఇంతకు నవీన్‌కుమార్‌ది హత్యనా? ఆత్మహత్యనా? అనే విషయాలు పూర్తి స్థాయిలో తెలియాల్సి ఉంది.

పాత ఎంపీడీవో కార్యాలయంలో మంటలు

- దస్త్రాల అడుగున మృతదేహం లభ్యం
- అగ్నిప్రమాదంపై పలు అనుమానాలు


దస్త్రాలతో పాటు కాలిపోయిన శవాన్ని బయటకు తీసుకొస్తున్న పోలీసులు


గదిలో ఎగిసిపడుతున్న మంటలు

బిజినేపల్లి, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా, బిజినేపల్లి మండల కేంద్రంలోని పాత ఎంపీడీవో కార్యాలయంలో ఆదివారం సాయంత్రం మంటలు చెలరేగాయి. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పి వేశారు. కాలిపోయిన ఫైళ్లను తొలగిస్తుండగా వాటి కింద ఓ మృతదేహం బయటపడటం సంచలనం సృష్టించింది. సిబ్బంది, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రెండేళ్ల క్రితం కొత్త భవనంలోకి ఎంపీడీవో కార్యాలయాన్ని మార్చారు. ఆ తర్వాత పాత ఎన్నికల సామగ్రి, స్టేషనరీ, ఫైళ్లను అక్కడే భద్రపరిచారు. ఆ కార్యాలయంలో ఆదివా రం సాయంత్రం మంటలు చెలరేగాయి. అటుగా వెళ్తున్న స్థానికులు గమనించి పోలీసులకు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఎస్ఐ శ్రీనివాస్ ఇచ్చిన సమాచారంతో అగ్నిమాపక శాఖ సిబ్బంది చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఎన్నికల సామగ్రి రూం పక్కనే గోడ బయట ఉన్న టీఫైబర్ ఏసీ కేబుల్, తలుపులు, కిటికీలు, పైకప్పు కాలిపోయింది. మంటలను అదుపు చేసిన తర్వాత కాలిపోయిన ఫైళ్లు, పాత ఎన్నికల సామగ్రిని ఒక్కొక్కొటిగా బయటకు తీసుకొస్తుండగా, దస్త్రాల అడుగున కాలిపోయిన మగ మనిషి మృతదేహం కనిపించింది. అతడిని ఎవరైనా చంపి అక్కడ పడేసి నిప్పు పెట్టారా? లేదా దేని కోసమైనా లోనికి వెళ్లి మంటల్లో చిక్కుకొని చనిపోయాడా? అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కొంతకాలంగా భవనంలో టీఫైబర్ సిబ్బంది పని చేస్తున్నారని, వారు అప్పుడప్పుడు వచ్చి పోతుంటారని ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తెలిపారు. అగ్నిప్రమాదంలో దాదాపు రూ.ఐదు లక్షల మేర నష్టం సంభవించి ఉండొచ్చని చెప్పారు. ఈ ఘటనపై జూనియర్ అసిస్టెంట్ సుధీర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు


హనుమంతు వాహనంపై వేంకటేశ్వరస్వామి

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూలు జిల్లా పెద్దకొత్తపల్లి మండలం దేవునితిర్మలాపూర్ గ్రామంలో వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం హోమం, హనుమంత వాహన సేవ కనుల పండువగా కొనసాగింది. పూజారి శేషాచార్యులు హనుమంతు వాహనంపై అలంకరించి పురవీధుల గుండా ఊరేగించారు. పలు గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హారతులు ఇచ్చి పూజలు చేశారు.

మైసమ్మ దర్శనానికి పోటెత్తిన భక్తులు


మైసమ్మ దేవతను దర్శించుకుంటున్న భక్తులు

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా పెదకొత్తపల్లి మండలంలోని నాయినోనిపల్లి మైసమ్మ దేవత దర్శనం కోసం ఆదివారం భక్తులు పోటెత్తారు. ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి దాదాపు 20వేల మందికి పైగా భక్తులు దర్శనం చేసుకున్నారు. హుండీ ద్వారా రూ.1,08,556, టికెట్ల ద్వారా రూ.45,320 ఆదాయం వచ్చినట్లు ఈవో రామేశ్వర్‌శర్మ, చైర్మన్ శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు.

ఆరు పదుల వయసులో అపూర్వ కలయిక


ఉండవల్లి ఉన్నత పాఠశాలలో కలిసిన పూర్వ విద్యార్థులు, గురువులు

అలంపూరు చౌరస్తా, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): వారంతా ఆరుపదుల వయసుకు చేరుకునే దశలో ఉన్నారు. వారంతా ఆడిపాడిన పాఠశాలను వేదిక చేసుకున్నారు. ఆదివారం జోగుళాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1975-76 నుంచి 1979-80వరకు పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు కలిశారు. వారికి చదువు చెప్పిన ఐదుగురు గురువులను, అటెండర్‌ను ఘనంగా సన్మానించారు. అంతకుముందు వీరంతా మండల కేంద్రంలోని గాంధీ సర్కిల్ నుంచి పాఠశాల వరకు ర్యాలీగా వచ్చారు. కార్యక్రమంలో నారాయణరెడ్డి, సీతారామయ్య, ఈశ్వర్‌రెడ్డి, వెంకటస్వామి, వెంకటాచలం, చాంద్‌పాష, పూర్వపు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'చాలా ఆనందంగా ఉంది'..

- బాల నటి శ్రీదేవి


థియేటర్‌లో బాలనటి శ్రీదేవి

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): తాను పుట్టి పెరిగిన ఊరిలో నటించిన సినిమా చూడటం చాలా ఆనందంగా ఉందని బాలనటి శ్రీదేవి అన్నారు. శనివారం రాత్రి జిల్లా కేంద్రంలోని మహేశ్వరి థియేటర్‌లో బాలనటి శ్రీదేవి తండేల్ సినిమా చూశారు. ఈ సినిమాలో తన పాత్ర చిన్నదేనని తెలిపారు. బింబిసార సినిమాలో నటించినప్పటి నుంచి తనపై ప్రజలు చూపించిన అభిమానాన్ని ఎప్పటికి మరిచి పోలేనని గుర్తు చేశారు. తాను ఇప్పటి వరకు పున్నాగ, పౌర్ణమి, కళ్యాణ వైభోగం, జగదాత్రి, త్రినేని, చిన్ని ఇలా 30కి పైగా సిరియల్స్ అలాగే 25కి పైగా సినిమాలో నటించానని తెలిపారు.

సూర్య నమస్కారాల పోటీలో ప్రథమ బహుమతి


బహుమతి అందుకుంటున్న వనజారెడ్డి

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన శత సహస్ర సూర్య నమస్కారాల రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా కేంద్రానికి చెందిన వనజారెడ్డి ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ పోటీల్లో 1,100 సూర్య నమస్కారాలు చేసింది. రూ. 5వేల నగదు బహుమతి అందుకున్నారు. సిద్దిపేట జిల్లా యోగాసన, స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి రామిరెడ్డి ప్రశంసాపత్రాన్ని అందజేశారు.

మిజోరం యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా బాధ్యతలు


చంద్రశేఖర్‌రెడ్డి

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి) : మిజోరం సెంట్రల్ విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. పెద్దకొత్తపల్లికి చెందిన యాదగిరిరెడ్డి, మంజుల దంపతుల కుమారుడు చంద్రశేఖర్‌రెడ్డి సోషియాలజీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా తన విధులు నిర్వర్తిస్తున్నారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో సోషియాలజీలో డిగ్రీ, పీజీ, ఎంఫిల్, పీహెచ్‌డీ పూర్తి చేసిన ఆయన అనంతరం గీతం విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు ప్రారంభించారు. అక్కడ తన బోధన పరిశోధనను కొనసాగించిన అనంతరం మిజోరం సెంట్రల్ విశ్వవిద్యాలయంలో చేరారు.

వనపర్తి కార్టూనిస్ట్‌కు రాష్ట్రస్థాయి క్యాష్ అవార్డు

వనపర్తి రాజీవ్‌చౌరస్తా, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి) : జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్, హాస్యానందం మాసపత్రిక సంయుక్తంగా గత నెలలో ఉమ్మడి రాష్ట్ర స్థాయి కార్టూన్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో వనపర్తి పట్టణానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు కొండకింది శేషిరెడ్డి పాల్గొని విజేతగా నిలిచి క్యాష్ అవార్డును గెలుచుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యను కీర్తిస్తు వేసిన కార్టూన్‌లు ఈ పోటీలలో ఎంపికైనట్లు ఆయన తెలిపారు. 12వ తేదీ బుధవారం త్యాగరాయ గాన సభ హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమంలో నగదు పురస్కారం, జ్ఞాపిక అందుకోనున్నట్లు ఆయన తెలిపారు.

సదా మీ సేవలో..



అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

ఈ క్రింది ఫోన్ నంబర్లను సంప్రదించండి

గద్వాల జిల్లా :9985404383
మహబూబ్‌నగర్ జిల్లా: 8096677362
నాగర్‌కర్నూల్ జిల్లా :8374394441
నారాయణపేట జిల్లా :9985456557
వనపర్తి జిల్లా :9010937550

పత్రిక పంపిణీలో ఏమైన అసౌకర్యాలు కలిగితే నిస్సంకోచంగా ఫోన్ చేసి తెలియజేయగలరు.
సర్క్యులేషన్ మేనేజర్: 9985411170

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ర్యాంకులు సాధించడమే విద్యార్థుల లక్ష్యం

● శిరీష, కేజీబీవీ ఎస్‌వో



నర్వ, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): ఎస్సెస్సీలో పదికి పది మార్కులు సాధించాలనే లక్ష్యంతో విద్యను అభ్యసింపజేస్తున్నామని నర్వ కేజీబీవీ ఎస్‌వో శిరీష అన్నారు. ఆదివారం ఆమె 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడారు.

ఎస్సెస్సీ విద్యార్థినులకు బోధన ఎలా జరుగుతున్నది?

విద్యార్థినులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. పదికి పది మార్కులతో మండల టాపర్లుగా నిలవాలనే లక్ష్యంతో విద్యా బోధనలు జరుపుతున్నాం.

వసతిగృహంలో ఎంతమంది విద్యార్థినులు ఉన్నారు?, ఉపాధ్యాయుల కొరత ఏమైనా ఉందా?

మొత్తం విద్యార్థినులు 381 మంది ఉన్నారు. ఇంటర్ విద్యార్థినులకు ఇంగ్లిష్, కామర్స్ లెక్చరర్లు లేరు.

కూరగాయలు, గుడ్లు ఎన్నిరోజులకోసారి అందిస్తారు?

కూరగాయలు, గుడ్లను ఏజెన్సీ వారు రెండు రోజులకోసారి అందిస్తున్నారు.

విద్యార్థినుల స్నానాలకు హీట్ వాటర్ ఎలా అందిస్తున్నారు?, తాగడానికి మినరల్ వాటర్ ఇస్తున్నారా?

హీట్‌వాటర్ అందిచటానికి సోలార్ పని చేయడం లేదు. మినరల్ వాటర్ ఆర్‌వో మరమ్మతులో ఉన్నందున మిషన్ భగీరథ నీరు అందిస్తున్నాం.

మెనూ ప్రకారం వంటలు చేస్తున్నారా?, మటన్, చికెన్ ఒక్కరికి ఎన్ని గ్రాములు అందిస్తున్నారు?

మెనూను అమలు చేస్తున్నాం. ఒకవారం మటన్, మరోవారం చికెన్ ఇస్తున్నాం. ఒక్కొక్కరికి మటన్ 40 గ్రాములు, చికెన్ 100 గ్రాముల ప్రకారంగా వడ్డిస్తున్నాం.

న్యూస్ బాక్స్

గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్లొద్దు

● ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్లవద్దని ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదివారం పేర్కొన్నారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీములతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరగాళ్లు ప్రజల బలహీనతలు పెట్టుబడిగా చేసుకునేందుకు కొత్త పంథాలను ప్రయోగిస్తున్నారన్నారు. అసంబద్ధ ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీముల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నిత్యావసర సరుకులు, గృహోపకరణాలు, వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు, క్రిప్టో కరెన్సీ మొదలగు వాటి పేర్లు చెప్పి ప్రజలను మోసాలకు గురి చేసేవి అధికంగా జరుగుతున్నాయన్నారు. తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు పొందండి అనే వాటిని నమ్మవద్దని ఎస్పీ సూచించారు.

భూసేకరణ చట్టబద్ధంగా జరగాలి

● సీపీఎం జిల్లా కార్యదర్శి జి.వెంకట్రామిరెడ్డి

నారాయణపేట, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం భూసేకరణ చట్టబద్ధంగా జరగాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జి.వెంకట్రామిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్నివిధాలుగా వెనుకబాటుకు గురైన నారాయణపేట ప్రాంతానికి సాగునీరు చాలా ముఖ్యమని అయితే ఈ ప్రాజెక్టు కోసం సేకరిస్తున్న భూసేకరణ చట్టబద్ధంగా జరగాలని, గ్రామసభలు నిర్వహించి రైతులను ఒప్పించాలని అధికారులను కోరారు. రైతులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఆకస్మికంగా వారి పొలాల్లోకి వెళ్లి సర్వేలకు పూనుకుంటే అన్నదాతలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. అధికారుల హడావిడి వ్యవహారం వల్ల పేట-కొడంగల్ ప్రాజెక్టు సర్వేకు ఆటంకం కలుగుతోందన్నారు. సమావేశంలో గోపాల్, బాల్‌రామ్, జ్యోషి తదితరులున్నారు.

మండల ఏర్పాటుతోనే అభివృద్ధి

మక్తల్‌రూరల్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): అన్ని అర్హతలు ఉన్న కర్ని గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేస్తేనే మారుమూల పల్లెల అభివృద్ధి సాధ్యమవుతుందని కర్ని మండల సాధన సమితి నాయకులు పేర్కొన్నారు. కర్ని మండల సాధన సమితి ఆధ్వర్యంలో ఆదివారం మక్తల్ మండలంలోని చిట్యాల, మాగనూరు మండలంలోని మందిపల్లి, గజరందొడ్డి, పర్మన్‌దొడ్డి గ్రామాల్లో కర్ని మండలం ఏర్పాటుకు ప్రజల మద్దతు కోరుతూ ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో పాటు, కలెక్టర్, పలువురు మంత్రుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. త్వరలోనే అన్ని గ్రామాల ప్రజలు, యువత, మేధావి వర్గంతో కలిసి మండలం ఏర్పాటయ్యే వరకు పోరాడుతామని వారు పేర్కొన్నారు.

ఘనంగా మాలాంబికా దేవి జాతర

నారాయణపేట, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): మాఘమాసాన్ని పురస్కరించుకొని స్థానిక అశోక్‌నగర్‌లో వెలిసిన మాతా మాలాంబికా దేవి జాతర ఆదివారం ఘనంగా జరిగింది. మహిళలు బోనాలతో ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

నేటి నుంచి రాంపూర్ మఠం బ్రహ్మోత్సవాలు

» ముస్తాబైన ఆలయం » అంతర్రాష్ట్ర కాడెద్దుల బండలాగుడు పోటీలకు ఏర్పాట్లు పూర్తి

» ఇతర రాష్ట్రాల నుంచి తరలిరానున్న శరణ శంకర మహారాజ్ భక్తులు

నర్వ, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): నర్వ మండలం రాంపూర్ గేటు సమీపంలోని శరణ శంకర మహారాజ్ మఠం బ్రహ్మోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. 40 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ మఠంలోని ఆలయాలకు రంగులు వేసి, విద్యుత్ అలంకరణ చేశారు. ఈనెల 10 నుంచి 13వ తేదీ వరకు ఉత్సవాలు జరగనున్నాయి. నాలుగురోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాలకు సోమవారం జెండా కార్యక్రమం, మంగళ, బుధవారాల్లో కాడెద్దుల బండలాగుడు ఉత్సవాలు, సాయంత్రం అగ్నిగుండం నందికోల్ల సేవ, రథోత్సవ సేవ కార్యక్రమాలు ఉంటాయని, 13న గురువారం గిరిజా కల్యాణం, గురుపూజా కార్యక్రమాలు జరుగుతాయని నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఉత్సవాలకు కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణ, మహారాష్ట్రల నుంచి శరణు శంకర మహారాజ్ భక్తులు హాజరవుతారు. ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి నెలలో జరిగే ఈ ఉత్సవాలకు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారని నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు.



ముస్తాబైన శివాలయం

మెటల్ రోడ్డు వేయించాలి



మక్తల్‌లో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతిపత్రం ఇస్తున్న పెద్దపొర్ల గ్రామస్థులు

» ఎమ్మెల్యేను కలిసిన పెద్దపొర్ల గ్రామస్థులు

ఊట్కూర్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): పెద్దపొర్ల గ్రామం నుంచి గాడుదుల వాగు ద్వారా ఊట్కూర్‌కు వెళ్లే రహదారిని మెటల్ రోడ్డుగా మార్చి రైతులను ఆదుకోవాలని పెద్దపొర్ల గ్రామ రైతులు ఆదివారం మక్తల్‌లో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. గ్రామంలోని 40 వ్యవసాయ కుటుంబాలు 200 ఎకరాల భూమిపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. రోడ్డు వ్యవస్థ లేక నిత్యం ఇబ్బంది పడుతున్నామని పేర్కొన్నారు. వెంటనే అధికారులతో మాట్లాడి మెటల్ రోడ్డు వేయించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విజ్ఞేశ్వర్‌రెడ్డి, పెద్దపొర్ల గ్రామస్థులు కొల్లూర్ శంకరప్ప, కొల్లూర్ భీంషప్ప, కొల్లూర్ నాగేష్, ఈదమెల్ల వెంకటయ్య, కోళ్ల కృష్ణయ్య, సుండు అంజప్ప, బుగ్గనోల్ల అంజప్ప, కొల్లూర్ శివ, ఎట్టి విజయ్, ఎట్టి ఆనంద్, జంబనోల్ల నర్సింహులు, కావలి బాలప్ప, మద్దెలబండ బాలప్ప తదితరులున్నారు.

పల్లె ప్రజల సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం

» ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

కృష్ణ, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): పల్లె ప్రజల సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం ఆయన పల్లెవెలుగు బస్సును ప్రారంభించారు. ఇదివరకు మక్తల్ నుంచి కృష్ణ గ్రామానికి బస్సు రాకపోకలు కొనసాగించేదని, ఇకనుంచి ఇదే బస్సు కుసుమూర్తి వరకు పొడిగిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత రైతులు, విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని బస్సును ప్రారంభించినట్లు చెప్పారు. అదేవిధంగా మండల కేంద్రంలో పది బెడ్‌ల ఆసుపత్రి నిర్మాణంతో పాటు, అంబులెన్స్‌ను కేటాయిస్తామని తెలిపారు. అంతకుముందు గ్రామస్థులు ఎమ్మెల్యేను శాలువా, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యుడు ఫయాజ్, నాయకులు చంద్రకాంత్‌గౌడ్, రాజప్పగౌడ, సిద్రం, ఆసిఫ్, ఆనంద్‌గౌడ్, మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, సంతోష్‌పాటిల్ తదితరులున్నారు.

ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన ఎమ్మెల్యే

మక్తల్‌రూరల్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): మక్తల్ పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి కల్యాణ మండపంలో 1984-85-87 ఎస్ఎస్‌సీ, ఇంటర్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందన్నారు. కార్యక్రమంలో బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

సంత బజార్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

మక్తల్‌రూరల్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): మక్తల్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేయబోయే సంత బజార్ కోసం స్థలాలను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదివారం పరిశీలించారు. నారాయణపేట రోడ్డులోని కాటన్‌మిల్ సమీపంలో స్థలాన్ని పరిశీలించగా అక్కడ బోరు సదుపాయం కూడా ఉండడంతో వాటిని పరిశీలించి పరిగణనలోకి తీసుకోవాలని కమిషనర్‌ను ఆదేశించారు. ఆ తరువాత ఎంపీడీవో కార్యాలయం పరిధిలో నూతనంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇల్లు నమూనా నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం షిరిడీ సాయిబాబా ఆలయ ఎనిమిదవ వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరై, ప్రత్యేక పూజలు చేశారు.

కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి, కట్టా సురేష్‌గుప్తా, చంద్రకాంత్‌గౌడ్, ఏ.రవికుమార్, కావలి రాజేందర్, నాగరాజ్, ఫయాజ్ తదితరులు ఉన్నారు.

పాఠశాలల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఊట్కూర్/నారాయణపేట, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): ఊట్కూర్ మండలం చిన్నపొర్ల, నారాయణపేట జిల్లా కేంద్రంలోని శిశుమందిర్ ఉన్నత పాఠశాలల్లో ఆదివారం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు.

చిన్నపొర్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000-01 ఎస్ఎస్‌సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు విద్యాబుద్ధులు నేర్పిన మాజీ హెచ్ఎం ఎం.భాస్కర్‌రెడ్డి, ఏ.రాజేందర్, నర్సిములు, విజయలను ఆహ్వానించి వారి ఆశీర్వాదం పొందారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయుల విద్యాబోధనను గుర్తు చేసుకొని వారిని కొనియాడారు. ఆ తర్వాత ఉపాధ్యాయులను పూలమాల, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఆనంద్, చంద్రమోహన్, రాజు ఉన్నారు.



చిన్నపొర్ల జడ్పీహెచ్ఎస్‌లో ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు



పేట శిశుమందిర్‌లో పూర్వ విద్యార్థులు

అదేవిధంగా, నారాయణపేట శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో 2007-08లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు స్థానిక శీల గార్డెన్‌లో సమ్మేళనం జరుపుకున్నారు. హెచ్ఎం దత్తుచౌదరి మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం యువత పాటుపడాలని అన్నారు. జీవితంలో ఏ స్థాయిలో ఉన్నా కూడా తల్లిదండ్రులను, గురువులను మర్చిపోవద్దన్నారు. అనంతరం గురువులను సత్కరించారు. కార్యక్రమంలో రాములప్ప, పద్మమ్మ, పటేల్ విజయలక్ష్మి, లక్ష్మి తదితరులున్నారు.

అధ్వానంగా జక్లేర్ - పులిమామిడి రహదారి

» గత ప్రభుత్వ హయాంలో గోతులు పూడ్చేందుకు చదును

» నేడు కంకర తేలడంతో నరకప్రాయంగా ప్రయాణం

» పట్టించుకోని అధికారులు

మక్తల్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జక్లేర్ నుంచి పులిమామిడి గ్రామం మీదుగా నారాయణపేటకు వెళ్లే బీటీ రహదారి అధ్వానంగా మారడంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బీటీ పొడవునా గోతులు పడడంతో గత ప్రభుత్వ హయాంలో వాటిని పూడ్చివేసేందుకు కిలోమీటరు మేర రహదారిని చదును చేశారు. దీంతో కంకర తేలి అధ్వానంగా మారింది. జక్లేర్ నుంచి నారాయణపేట జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి కావడంతో పాటు పులిమామిడి, బిజ్వార్, అవుసలోనిపల్లి తదితర గ్రామాలకు వెళ్లే ప్రజలు ప్రతీనిత్యం ఈ రహదారిపై రాకపోకలు సాగిస్తున్నారు. అధ్వానంగా ఉన్న ఈ బీటీకి మరమ్మతులు చేయకపోవడంతో ఏడాది కాలంగా వారు ఇబ్బంది పడుతున్నారు. దీనికితోడు జక్లేర్ చెరువులో ఉన్న నీటితో ఊట ఉబికి రహదారి పైకి వస్తోంది. దీంతో రహదారిపై గోతులు ఏర్పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఆటంకాలేర్పడుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని, ఊట నీరు వెళ్లేందుకు కాల్వలు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.



అధ్వానంగా ఉన్న జక్లేర్ - పులిమామిడి రహదారి

రహదారికి మరమ్మతులు చేపట్టాలి..



జక్లేర్-పులిమామిడి రహదారికి మరమ్మతులు చేపట్టాలి. ప్రతీనిత్యం ఈ రహదారిపై వెళ్లే ప్రయాణికులు రైతులు, వ్యాపారులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. రహదారి మట్టి రోడ్డును తలపించేలా ఉండడంతో ప్రయాణం నరకప్రాయంగా మారింది.

\- మహేష్‌గౌడ్, బిజ్వార్

ఐకమత్యానికి, భక్తికి కురువ కులస్తులు నిదర్శనం

» ఎంపీ డీకే.అరుణ

» మరికల్‌లో ప్రతిష్ఠాపన విగ్రహానికి ప్రత్యేక పూజలు



బీరప్పస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎంపీ డీకే.అరుణ

మరికల్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): ఐకమత్యానికి, భక్తికి నిదర్శనం కురువ కులస్తులని ఎంపీ డీకే.అరుణ అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సరస్వతీ దేవి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి మూడు రోజులుగా జరుగుతున్న హోమం, జలాధివాసంలో ఉన్న అమ్మవారి విగ్రహానికి ఆదివారం ఎంపీ డీకే.అరుణ ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు సోమవారం జరిగే బండారు ఉత్సవంలో భాగంగా బీరప్ప స్వామి విగ్రహాలతో మాదాసీ కుర్వ కులస్తులు ఊరేగింపుగా దేవాలయానికి చేరుకున్నారు. ఆలయంలో డీకే.అరుణ బీరప్ప విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీరప్పస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మాజీ ఉప సర్పంచ్ సీమ శివకుమార్‌తో పాటు, 20 మంది యువకులు ఎంపీ అరుణ సమక్షంలో బీజేపీలో చేరగా ఆమె వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రతంగ్‌పాండురెడ్డి, సత్యయాదవ్, అధికార ప్రతినిధి చిన్న నర్సన్‌గౌడ్, పోలేమెని రమేష్, మహేందర్, నర్సిములు, దుబాయి రాములు, నారాయణ, కృష్ణయ్య తదితరులున్నారు.

ఏ ముఖం పెట్టుకొని కొడంగల్‌కు వస్తున్నావ్

» కాంగ్రెస్ నాయకుల ఎద్దేవా



విలేకర్ల సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

కోస్గి, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): కేటీఆర్ కొడంగల్‌కు సిగ్గు లేకుండా ఏ ముఖం పెట్టుకొని వస్తున్నారో తెలపాలని జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ వార్ల విజయ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. 2018 ఎన్నికల్లో కొడంగల్‌ను దత్తత తీసుకుంటున్నానని, కొడంగల్‌ను అన్నివిధాలా అభివృద్ధి చేసి మరో సిరిసిల్లలా తయారుచేస్తానని ప్రజలకు హామీ ఇచ్చిన కేటీఆర్ ఇప్పటివరకు ఏ ఒక్క అభివృద్ధి చేయలేదన్నారు. కొడంగల్‌కు రావడానికి మీకు అర్హత లేదని దుయ్యబట్టారు. మీ నాయకుడు నరేందర్‌రెడ్డి ఇక్కడి ప్రజలను పీడించిన విషయం ప్రతీ ఒక్కరికి తెలుసన్నారు. సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిప్రసాద్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, నాయకులు ఉన్నారు.

పథకాల అమలులో కాంగ్రెస్ విఫలం

» మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



మద్దూర్‌లో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

మద్దూర్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం మద్దూర్‌లోని షా గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. అధికారాన్ని చేజిక్కించుకునేందుకు కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చి వాటిలో ఆరు కూడా సక్రమంగా అమలు చేయలేకపోయిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేస్తున్న మోసాన్ని ఎండగట్టడానికి సోమవారం కోస్గిలో బీఆర్ఎస్ చేపట్టే రైతుదీక్షకు కేటీఆర్, మాజీ మంత్రులు రానున్నారని ఆయన వెల్లడించారు. దీక్షను విజయవంతం చేయడానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల రైతులు, కార్యకర్తలు తరలి రావాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ నియోజకవర్గ, మండల నాయకులు ఎండీ.సలీం, గోపాల్, వీరారెడ్డి, బాల్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, బసిరెడ్డి, బాల్‌చందర్, రాములు, పీరహ్మద్, రాజు ఉన్నారు.

ముదిరాజ్‌లు స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి



క్యాతన్‌పల్లిలో సమావేశమైన ముదిరాజ్ నాయకులు

దామరగిద్ద, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): ముదిరాజ్‌లు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చాటాలని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు మొగులప్ప అన్నారు. ఆదివారం క్యాతన్‌పల్లి గ్రామంలో నిర్వహించిన ముదిరాజ్ మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. దామరగిద్ద మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, కండెన్‌పల్లి ఎంపీటీసీ మాజీ సభ్యుడు అంజి, మున్కన్‌పల్లి గ్రామ మాజీ సర్పంచ్ మొగులప్ప, బాపన్‌పల్లి నర్సింలు మాట్లాడుతూ ముదిరాజ్‌లు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలన్నారు. నాయకులు ఆర్.నర్సింహ, వత్తుగుండ్ల తదితరులున్నారు.

సైక్లింగ్ పోటీలు ప్రారంభం



జెండా ఊపి సైక్లింగ్ పోటీలను ప్రారంభిస్తున్న డీఎస్‌వో

మక్తల్‌రూరల్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): మక్తల్ నుంచి వడ్వాట్ రోడ్‌లో బాలబాలికలకు పది కిలోమీటర్ల సైక్లింగ్ పోటీలను ఆదివారం విశ్రాంత పీఈటీ గోపాలం, డీవైఎస్‌వో వెంకటేష్‌శెట్టి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపాలం మాట్లాడుతూ జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానం పొందిన విజేతలను ఈనెల చివరి వారంలో హైదరాబాద్-శ్రీశైలం మట్టి రోడ్డులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతామని అన్నారు. పీడీలు, రమేష్‌కుమార్, శ్యామ్, రాకేష్, స్వరూప, సౌమ్య, గాయత్రి, 150 మంది సైక్లిస్టులు పాల్గొన్నారు.

భక్తుల సౌకర్యార్థం బోరు డ్రిల్లింగ్



బోరు డ్రిల్లింగ్ చేయిస్తున్న భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులు

నారాయణపేటరూరల్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఎక్లాస్‌పూర్ బాలాజీ దేవాలయ ఆవరణలో భక్తుల సౌకర్యార్థం భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాగునీటి బోరును ఆదివారం డ్రిల్లింగ్ చేయించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ కె.రాజ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ బోరు లేని కారణంగా భక్తులు ఇబ్బందులు పడుతున్నారని తన దృష్టికి తీసుకురాగా బోరు వేయించడం జరిగిందన్నారు. అదేవిధంగా రూ.31వేల విలువ చేసే హుండీని ఆలయ కమిటీకి అందజేశారు. కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మన్నెగోపాల్, సుదర్శన్‌రెడ్డి, హన్మంతు, శ్రీనివాస్, నర్సింహులు, శివరాజ్, నగేశ్, ఎం.సంతోష్, కృష్ణ తదితరులున్నారు.